ప్రజాశక్తి
ఆదివారం 23 నవంబరు, 2025
5
శ్రీకాకుళం

కలెక్టర్‌ను కలిసిన ఎపిసి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసిగా బాధ్యతలు స్వీకరించిన పప్పల వేణుగోపాలరావు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. కెజిబివిలు బలోపేతం, విద్యా ప్రగతికి కృషి చేయన్నట్టు తెలిపారు.

మొక్కను అందజేస్తున్న ఎపిసి వేణుగోపాలరావు

చివరి గింజ వరకూ కొనుగోలు

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రైతు పండించిన చివరి ధాన్యంపు గింజవరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వ్యవసాయాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహ్మద్‌ఖాన్‌తో కలిసి ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం లక్ష్యమని అన్నారు. 406 ధాన్యపు కొనుగోలు కేంద్రాల ద్వారా 264 రైస్ మిల్లులకు అందిస్తామని అన్నారు. గతేడాది ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగటంతో ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది వంద శాతం ఈక్రాప్ నమోదు చేశామన్నారు. డిపట్టా భూములు, ఎండోమెంట్ భూములు కూడా విడిచిపెట్టకుండా నమోదు చేయించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన నాలుగు గంటల్లో రైతు ఖాతాలో జమ చేశామన్నారు. ఇది ప్రథమంగా నరసన్నపేట మండలం కంబకాయ

ధాన్యం కొనగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

గ్రామ రైతు ఖాతాలో జమచేసి చూపించామని మంత్రి తెలిపారు. మొంథా తుపాను వల్ల రంగుమారిన, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేస్తామన్నారు. అలాగే వర్షాలు దృష్టిలో పెట్టుకొని ప్రతిరైతు సేవా కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచామన్నారు. ఈ యేడాది ఎగేడ్ ధాన్యం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వంద కేజీలకు రూ.2389లు కాగా, సాధారణ రకం వంద కేజీలకు రూ.2369 ప్రకటించిందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా నవంబరు నుంచి మార్చి వరకు అమ్ముకోవచ్చునని అన్నారు. అనంతరం వేరుశెనగ వితనాలను రైతులకు పంపిణీ చేశారు. బ్యాంకు గ్యారంటీ తీసుకోవడంతో రైస్ మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వేణగోపాల్, టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, ఎడిఎ కె.జగన్మోహన్ రావు, తహశీల్దార్ అప్పలరాజు, ఎంపిడిఒ ఫణీంద్రకుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, జిల్లా మిల్లర్ల అధ్యక్షుడు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టిడిపి నాయకులు కర్రి అప్పారావు, సాసుమంతు ఆనంద రావు, పూజారి శైలజ, బాడాన రమణ మ్మ, కోరాడ గోవిందరావు, కోటబొమ్మాళి మిల్లర్ల సంఘం అధ్యక్షుడు ఎస్.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

టెక్కలి రూరల్ : స్థానిక భవానీనగర్-అయ్యప్పనగర్ నుంచి ఎన్‌హెచ్-16కు అనుసంధానం చేస్తూ చేపట్టిన రూ.3 కోట్లతో టెక్కలి పాతజాతీయ రహదారి నిర్మాణానికి మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేశారు. అలాగే డిగ్రీ కళాశాల ప్రహరీ, పట్టు మహదేవ్ కోనేరు చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, కోటబొమ్మాళి ఎఎంసి చైర్మన్ బగాది శేషగిరిరావు, పిసకాన అజయకుమార్, పట్టణ అధ్యక్షులు కోల లవకుమార్, దల్లి ప్రసాద్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, గురువెల్లి బాలకృష్ణ, కెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

కార్మికవర్గాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, లేకపోతే ఐక్యపోరాటాలు తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు ఎఐటియుసి నాయకులు చిక్కాల గోవిందరావు, ఐఎఫ్‌టియు నాయకులు మామిడి క్రాంతి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ... కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ... నగర కార్పొరేషన్ సంస్థ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద ఆల్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యాన శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికవర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మికచట్టాలను కేంద్రంలోపి బిజెపి కూటమి ప్రభుత్వం కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. కార్మిక మంత్రిత్వశాఖ ఇక నుంచి యాజమాన్యాల మంత్రిత్వశాఖగా మారబోతుందన్నారు. యాజమాన్యాల రక్త దాహానికి రహదారులను మోడీ ప్రభుత్వమే సిద్ధం చేస్తున్నందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించి కార్మికుల నరాలన్నింటినీ ఎలా బిగించాలో పార్లమెంట్ సాక్షిగా సిద్ధం చేశారని పేర్కొన్నారు. వాటి అమలుకు నవంబరు 21న ఆదేశాలు ఇచ్చిందని విమర్శించారు.

నిరసన తెలుపుతున్న కార్మిక నాయకులు

పని గంటలు పెంచి, రాత్రింబవళ్లు తేడాలేకుండా ఉద్యోగులను రాచి రంపాన పెడుతూ, మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాష్ట్రంలో 'శ్రమశక్తి నీతి 2025 పేరున కేంద్ర కార్మిక శాఖ కార్మిక చట్టాల స్వరూపాన్ని పూర్తిగా మార్చివేసి, దానిపై స్పందన తెలియజేయాల్సిన ప్రజలను ప్రభుత్వం కోరుతుందన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డి.గణేష్, టి.తిరుపతిరావు, ఆర్.ప్రకాషరావు, రిమ్స్, మెడికల్ రిప్స్, మున్సిపల్, శ్యామ్ పిస్టన్స్, నాగార్జున అగ్రికం, స్మార్ట్ కం, విఆర్ఎ, పెన్షనర్స్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఎం.గోవర్ధనరావు, డి.వాసుదేవరావు, జీరు రాము, వై.శ్రీనివాసరావు, ఎన్.బలరాం, ఎల్.రామప్పడు, డి.యుగంధర్, ఎన్.నాగేశ్వరరావు, ఎం.ఆదినారాయణమూర్తి, ఎన్.పార్థసారథి, కె.రవి, బి.సంతోషి, సిహెచ్.రాజేశ్వరి, పి.మల్లమ్మ, పి.జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతాలో మకాం... జిల్లాలో చోరీలు

- **కరుడుగట్టిన నేరస్తుడు కృష్ణ అరెస్టు**
- **33 ఏళ్లలో 218 నేరాలు**
- **భారీగా బంగారం, నగదు స్వాధీనం**
- **ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి**

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో 218 కేసులు నిందితుడిగా ఉన్న మెళియాపుట్టి మండలం చాపురానికి చెందిన కోల్‌కతాలోని బాటానగర్‌లో నివాసముంటున్న కరుడుగట్టిన నేరస్తుడు దున్న కృష్ణను అరెస్టు చేసినట్టు ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సెప్టెంబరు 10న రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో 25 గ్రాముల వెండి పోయిందని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో నగరంలోని ఎస్‌బిఐ స్టాఫ్ కాలనీకి చెందిన ఎతిరాజుల భవాని

మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

అదే నెల 13న ఫిర్యాదు చేసిందన్నారు. దర్యాప్తులో భాగంగా ఆయనను అరెస్టు చేసి విచారించగా శ్రీకాకుళం రూరల్ పరిధిలో 14, శ్రీకాకుళం రెండో పట్టణ పరిధిలో 3, ఒకటో పట్టణ పరిధిలో ఒక దొంగతనం చేసినట్టు తేలిందన్నారు. 18 దొంగతనాల కేసులో చోరీ చేసింది 362.4 గ్రాముల బంగారం, 1443 గ్రాముల వెండి అభరణాలు, వస్తువులు, నగదు రూ.7.03 లక్షలని తెలిపారు. ఇప్పటి వరకు నిందితుడు కృష్ణ నుంచి 237 గ్రాముల బంగారం, 1391 గ్రాముల వెండి, నగదు రూ.1.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 55 ఏళ్ల కృష్ణ 33 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు 218 ఇళ్లలో నేరాలు చేసినట్టు తెలిపారు. వీటిలో సుమారు 60 కేసుల్లో శిక్ష పడిందన్నారు. కృష్ణ జీవితంలో సగం జైల్ జీవితం అనుభవించినట్టు తెలిపారు. కృష్ణ ఆయన కుటుంబంతో కోల్‌కతాలోని బాటానగర్‌లో నివాసముంటూ జిల్లాకు వచ్చి నేరాలు చేసి వెళ్లిపోతుంటాడని వివరించారు. వ్యక్తిగత గుర్తింపు కార్డు ఉంటే పోలీసులకు పట్టుబడతానని ఆధార్, ఓటరు కార్డు తీసుకోలేదని అన్నారు. సెల్‌ఫోన్ వాడడం కూడా లేదని తెలిపారు. తాళం వేసి ఉన్న ఇళ్లను తాళాలను పగలగొట్టి ప్రవేశించి ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదు దొంగలించడం ప్రవృత్తిగా మార్చుకున్నాడని తెలిపారు. 2024 జనవరి 13న జైల్ నుంచి బయటకు వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు శ్రీకాకుళం నగరం పరిధిలో 18 నేరాలు చేసినట్టు వివరించారు. కృష్ణతో బ్రోతల్ కేసులో అరెస్టు అయిన గూనపాలెంకు చెందిన సయ్యద్ రఫీకి జైల్లో పరిచయం ఏర్పడిందన్నారు. కృష్ణ చోరీ చేసిన సొత్తును రఫీకి ఇచ్చి దాన్ని విక్రయించి ఇద్దరు వాటాలు పంచుకొనేవారిని తెలిపారు. అదేవిధంగా కోల్‌కతా, సోనాపూర్‌కి చెందిన ఇద్దరు వ్యక్తులకు కృష్ణ చేసిన చోరీ సొత్తును వారికి ఇచ్చినట్టు విచారణలో తేలిందన్నారు. వారిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ఈ కేసుల్లో కృష్ణతో పాటు రఫీని అరెస్టు చేసినట్టు తెలిపారు.

ఇద్దరిపై చర్యలు

నగరం పరిధిలో నమోదైన 18 కేసుల్లో ఇద్దరు ఫిర్యాదుదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బంగారం పోకుండానే 46 గ్రాముల బంగారం పోయినట్టు ఒకరు ఫిర్యాదు చేశారని ఎస్‌పి తెలిపారు. మరో కేసులో కేవలం 15 గ్రాముల బంగారం పోతే, 71 గ్రాములు బంగారం పోయినట్టు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. తప్పుడు ఫిర్యాదు చేసినందుకు ఇరువురుపై చట్టరీత్యా చర్యతీసుకుంటామని వివరించారు.

ప్రతిభకు ప్రశంస

నిందితుడిని అదుపులోకి తీసుకోవడం, చోరీ అయిన బంగారం, వెండి అభరణాలు, నగదు రికవరీ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చినవారికి పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్‌పి ప్రశంసించి అభినందించారు. అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో, డిఎస్‌పి సిహెచ్.వివేకానంద సూచనలతో రూరల్ సర్కిల్ సిఐ కె.పైడిపునాయుడు, సిసిఎస్ సిఐ చంద్రమౌళి, ఎస్‌ఐలు రాజేష్, గణేష్, రూరల్ ఎస్‌ఐ కె.రాము, సిబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

ఉపాధ్యాయులు టెట్ రాయాల్సిందే

దరఖాస్తులకు నేటితో ముగుస్తున్న గడువు

టెక్కలి: కూటమి ప్రభుత్వం చేపడుతున్న విద్యాసంస్కరణలో భాగంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయాలన్న సుప్రీం కోర్టు నిబంధనల మేరకు ఉపాధ్యాయులు పరీక్ష రాసేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 19న కేంద్ర విద్యాశాఖ మంత్రిని రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంబంధిత విద్యాశాఖ అధికారులు కలిశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరాల్సి ఉన్నా... ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. దీంతో సుప్రీంకోర్టు తన వాదని డిసెంబరు నెలకు వాయిదా వేసింది. దీంతో ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు తప్పకుండా టెట్ పరీక్ష రాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్‌కు సమయం కూడా ఆదివారంతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు దరఖాస్తులు సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. సుప్రీంకోర్టు విలువరించిన తీర్పు మేరకు జిల్లాలో 9300 మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ పరీక్షకు అర్హత సాధించారు. 2010 సంవత్సరం ముందు బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులు టెట్ పరీక్ష తప్పనిసరిగా రాయాలన్న నిబంధనపై చర్యలు తీసుకోకపోవడంపై ఉపాధ్యాయ సంఘ నాయకులు ఈ తీరుపై ఆక్షేపణ వెల్లడిస్తున్నారు.. కాగా, విద్యా సంస్కరణల్లో భాగంగా పరీక్ష రాయాలన్న నిబంధనపై ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్న ఆందోళనకు ఇటు ప్రభుత్వం నుంచి గాని, అటు కోర్టు నుంచి గాని ఊరడింపు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెడ్డిక వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా శంకర్‌రెడ్డి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన టిడిపి బిసి సాధికారిత సమితి కన్వీనర్‌గా పనిచేస్తున్న కొండ శంకర్‌రెడ్డికి రెడ్డిక వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ చొరవతో చైర్మన్ పదవి దక్కడంతో శనివారం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

విప్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న శంకర్‌రెడ్డి

టిడిపి అభివృద్ధి కోసం పనిచేస్తూ... వివిధ ఆటో, మ్యాక్స్ వాహనాలు యూనియన్‌కు మద్దతుదారు డుగా గుర్తింపు ఉంది. ఈయనకు టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పత్రీ తవిటయ్య, నందిగాం కోటేశ్వరరావు, పలువురు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో చైర్మన్‌గా నియమించిన ప్రభు త్వ విప్ అశోక్‌కు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కె.రా మ్మోహన్ నాయుడు, కె.అచ్చెన్నా యుడు, విద్యాశా ఖ మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పళ్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న బాధితులు

ఉద్దానాన్ని విధ్వంసం చేస్తే సహించం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

కార్గో ఎయిర్ పోర్టు పేరుతో ఉద్దానాన్ని విధ్వంసం చేస్తే సహించేది లేదని కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ ప్రభుత్వానికి హెచ్చరించింది. మండలంలోని వంకులూరు గ్రామస్తులు సంఘ భవనం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి కార్గో ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దానం పల్లెల్లో విధ్వంసకర కార్గో ఎయిర్ పోర్టు నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న కార్గో ఎయిర్ పోర్టు బాధిత రైతులు పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద మహాధర్నా చేసి అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేసేందుకు సిద్ధమయ్యామని అన్నారు. ఇంతలో పోలీసులు రైతులను నిర్బంధించి ఆర్‌డిఒను కలిసే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. దీనిని నిరసిస్తూ ఈ నెల 21 నుంచి 26వరకు నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం అన్ని ప్రభావిత గ్రామాల్లో చేపడుతున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా మన జాతిపిత గాంధీజీ భావజాలంతో ప్రజలు శాంతియుతంగా పోరాటం చేస్తుంటే... మా మనోభావాలు దెబ్బతీ తీసుకున్నారని అన్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్గో ఎయిర్ పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు, లండ రామస్వామి, జోగి శ్రీదేవి, లండ హైమావతి, గుంటు సంతమ్మ, సండూపల్లి పార్వతి, గుల్ల ఈశ్వరరావు, గుంటు రామస్వామి, గుంటు నాగేశ్వరరావు, సుంకర రాజు, బర్రి జోగారావు, యంపల్ల కామేష్, కోనేరు రమేష్, మహిళలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు

శ్రీకాకుళం సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యాన పిఎంకెవివై 4.0 పథకం ద్వారా నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ల్లో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నవంబరు చివరి వారం నుంచి వివిధ నైపుణ్య శిక్షణలను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ శిక్షణల కాల వ్యవధి 3 నుంచి 4 నెలలు ఉంటుందని తెలియజేశారు. నియోజకవర్గాల పరిధిలోని స్కిల్ హబ్‌ల వివరాల విషయానికి వస్తే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు (బారువ, నరసన్నపేట, టెక్కలి)ల్లో సిసిటివి సూపర్‌వైజర్, కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ (వాయిస్ అండ్ నాన్ వాయిస్) వంటి శిక్షణలు అందిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నం, ప్రభుత్వ ఐటిఐలు (శ్రీకాకుళం, ఎచ్చెర్ల), ప్రభుత్వ పాలిటెక్నిక్, ఆమదాలవలసలో సైబర్ సెక్యూరిటీ అండ్ సోషల్ మీడియా అనలిస్ట్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, జూనియర్ సూపర్‌వైజర్ (సేల్స్) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరింత సమాచారం కోసం తేజ (స్కిల్ హబ్ సమన్వయ కర్త, 99895 12143), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట స్కిల్ హబ్ వివరాలకు గోవర్ధన్ (99499 00672), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి వివరాలకు రమేష్ (94932 90012)లను సంప్రదించాలన్నారు. ఇతర ముఖ్య కేంద్రాలైన పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలసలో 'సైబర్ సెక్యూరిటీ అండ్ సోషల్ మీడియా అనలిస్ట్' వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాతపట్నం వివరాలకు అనూష (95532 92734), శ్రీకాకుళం వివరాలకు శేషగిరి (78934 54256), ఎచ్చెర్ల వివరాలకు స్వప్న (79891 77887), ఆమదాలవలస వివరాలకు వెంకటేష్ (75690 77449), డాక్టర్ వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ. పలాస (సోమేష్, 99085 90730)లో ప్రత్యేకించి 'ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషియన్' వంటి కోర్సులు అందిస్తున్నట్లు చెప్పారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

జిల్లా బిసి సంక్షేమ అధికారి అనురాధ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

యుపిఎస్‌సి నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల అభ్యర్థుల నుంచి ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇ.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సాధికారత అధికారి/ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్ వార్డ్ క్లాసెస్‌లో ఈ నెల 25 లోగా బిసి స్టడీ సర్కిల్ వాంటి కాలనీ, శ్రీకాకుళం కార్యాలయానికి అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు డిసెంబరు 5న విశాఖపట్నంలో సివిల్ సర్వీసెస్ సిలబస్ ఆధారంగా ఆబ్జెక్టివ్ బిట్ టైపులో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికపై అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. వారికి బిసి భవన్, గొల్లపూడి, విజయవాడ శిక్షణా కేంద్రం ద్వారా ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్, భోజన, వసతి సౌకర్యాలనూ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు టెన్త్, డిగ్రీ మార్కు లిస్టులు, తరగతి, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఉండాల న్నారు. ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు జతపరచాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8332852106, 7382975679 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

అపరిష్కృతంగా ఉన్న కేసులపై దృష్టి కేంద్రీకరించి వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో డిఎస్‌పిలు, ఎస్‌పిలు, ఎస్‌ఐలతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు, ముద్దాయిలు అరెస్టు, ఛార్జ్‌షీట్ దాఖలు, కొత్త చట్టాలు అమలు, నాన్ బెయిల్బుల్ వారెంట్లు, బెయిల్ కౌంటర్ దాఖలు, ప్రాపర్టీ నేరాలు, లోక్ అదాలత్ కేసులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల 13న నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. ఫోక్సో కేసుల్లో దర్యాప్తు నిర్ణీత 60 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కేసులు దర్యాప్తులో వైద్యులు, ఫోరెన్సిక్ నిపుణులు నివేదికలు తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో ప్రాపర్టీ నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్థులు, జైలు నుంచి విడుదలైన నేరస్థులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అంతర్రాష్ట్ర గ్యాంగులు,



సమీక్షిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

వ్యక్తులపై పర్యవేక్షణ, నిఘా పెంచాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలు నేపథ్యంలో రోజూ గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో సమీక్షించి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. సైబర్ కేసుల్లో బాధితులు పోగొట్టుకున్న నగదును చట్ట ప్రకారం బాధితులకు అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి పి.శ్రీనివాసరావు, డిఎస్‌పిలు సిహెచ్.వివేకానంద, డి.లక్ష్మణరావు, ఎఐ గోపీనాథ్, ఎస్‌బి సిఐ ఇమ్మాన్యుల్‌రాజు పాల్గొన్నారు.

నాడు ప్రజాస్వామ్య ఖూనీ...
నేడు టిడిపి అదే పని

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు సమయంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందంటూ గొంతు చించుకున్న టిడిపి ప్రభుత్వం ఇప్పుడు అవే ప్రజాస్వామ్య హక్కులనూ కాలరాయడానికి వెనుకాడటం లేదు. కార్గో ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై కేసులు మోపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో నిరసన తెలుపుతున్న వారి వివరాలను సేకరించే పనిలో పోలీసులు ఉన్నట్లు చర్చనడుస్తోంది. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడమే అవుతుంది. ఇటీవల పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నాకూ అనుమతి నిరాకరించింది. ధర్నాను భగ్నం చేయడానికి వామపక్ష నాయకులను ఉదయం ఆరు గంటలకే అరెస్టు చేయించింది. గ్రామాలపై యుద్ధం చేస్తున్నట్లుగా పోలీసులను భారీగా మోహరించింది. గ్రామ సరిహద్దుల్లో ఎక్కడిక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించింది. పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసనకు పిలుపు నివ్వడంతో మొత్తం పలాస టౌన్ పోలీసు నిఘా నీడలో కొనసాగింది. ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలు, ద్విచక్రవాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే ప్రయాణికులను విడిచిపెట్టారు. పోలీసుల నిర్బంధం, తనిఖీలపై ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమైంది. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలపడం సర్వసాధారణం. రాజ్యాంగం కల్పించిన అటువంటి హక్కును సైతం ప్రజలకు లేకుండా చేయడం విచారకరం. గత వైసిపి ప్రభుత్వ హయాంలో



చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందంటూ నాడు ప్రతిపక్షంలో ఉన్న కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు అంటూ గొంతెత్తిన నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎయిర్‌పోర్టుకు వ్యతిరేకంగా గొంతెత్తుతున్న వారిపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవతుండం వారి ద్వంద్వ వైఖరిని తేటతెల్లం చేస్తోంది.

సరుబుజ్జిలి సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ విషయంలోనూ టిడిపి ఇదే వైఖరిని తీసుకుంది. పవర్ ప్లాంట్ వద్దంటూ ప్రజలు వ్యతిరేకిస్తుంటే బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తోంది. గత నెలలో థర్మల్ పవర్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా సరుబుజ్జిలిలో ధర్నా చేయడానికి ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అనుమతి కోరినా, పోలీసులు తిరస్కరించారు. ధర్నాకు వెళ్తున్న వామపక్ష నాయకులు, ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులను ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడింది. పోలీసులను భారీగా మోహరించి గిరిజన గ్రామాలను దిగ్బందించింది. వెనక్కి తగ్గని గిరిజనులు, రైతులు వేర్వేరు మార్గాల్లో రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగడం చూశాం. ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి ఎంతగా అణగదొక్కాలని చూస్తోందో ప్రజల నుంచి అంతే స్థాయిలో ప్రతిఘటన వ్యక్తమవుతోంది. కార్గో ఎయిర్‌పోర్టు, థర్మల్ పవర్ ప్లాంట్ల విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం చాలా మొండిగా ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. సామ, వేద, దాన దండోపాయాలను ప్రయోగించి ఎలాగైనా వాటిని నెరవేర్చుకోవాలని చూస్తోంది. ప్రజలు సమిష్టిగా పోరాడుతుండటంతో ప్రభుత్వ ప్రయత్నాలు ప్రస్తుతానికి నెరవేరడం లేదు. రాబోవు రోజుల్లో ఈ నిర్బంధం మరింత తీవ్రంగా ఉండే అవకాశాలు లేకపోలేదు. పోలీసుల అదిరింపులు, బెదిరింపులు ఉండనే ఉంటాయి. వీటితో పాటు రకరకాల జిత్తులమారి వ్యూహాలతో ప్రజల మధ్య చీలిక తీసుకువచ్చే ప్రయత్నాలు చేయకమానదు. రాజకీయ పార్టీల వారీగా చీలికలు తెచ్చే అవకాశాలూ లేకపోలేదు. మూలపేట పోర్టు, కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం నిర్మాణ ప్రయత్నాల అనుభవాలు అవే చెప్తున్నాయి.. దీంతో పాటు భూములకు ఎక్కువ ధర ఇస్తామని, మంచి ప్యాకేజీ ఇస్తామంటూ ప్రలోభాలకూ తెరతీయొచ్చు. అభివృద్ధి, యువతకు ఉద్యోగాల ఎర ఇప్పటికే వేస్తున్న పరిస్థితి ఉంది. గత అనుభవాల దృష్ట్యా ప్రజలు, రైతులు, గిరిజనులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పిగొట్టాల్సిన అవరసముంది.

ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు అనేక హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వాటిని అమలు చేయించాల్సిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆ బాధ్యతను తీసుకోకుండా హామీ ఇవ్వని అంశాలపై ఉత్సాహం చూపడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. తమ ప్రాంతంలో ఎయిర్‌పోర్టు వద్దని, తమ బతుకులు తమను బతకనీయండని ప్రజలు తేల్చి చెప్తున్నా బాబాయ్, అబ్బాయ్‌లు దానిని ఎలాగైనా నిర్మించి తీరుతామని భీష్మించుకూర్చుకోవడంపై ప్రజల్లో అనేక సందేహాలు రేకెత్తుతున్నాయి. ఎయిర్‌పోర్టు పేరుతో వేలాది ఎకరాలను కార్పొరేట్లకు కట్టబెట్టడానికా లేక ఎయిర్‌పోర్టు వెనుక ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కార్పొరేట్ల కోసం సామాన్య ప్రజలను నిర్బంధానికి సైతం గురి చేసేందుకు ప్రభుత్వం, మంత్రులు వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐక్యంగా ఉద్యమించడమే అందరి ముందున్న కర్తవ్యం.

సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

ప్రజాశక్తి- నందిగాం

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు నందిగాంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఇప్పటికే రైతుల వద్ద ధాన్యం సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 1న పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నామని ప్రకటించారు తప్ప ఇంకా మండలంలో ఇంకా ఎక్కడ ప్రారంభం కాలేదని అన్నారు. కౌలు రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికీ కొంతమంది రైతులు తమ ధాన్యాన్ని పంట పొలం వద్ద 85 కేజీల బస్తాను రూ.1300కే తూర్పు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. తక్షనమే ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, మల్లేశ్వరరావు ఉన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత విఆర్‌ఒలు

రూ.15 వేలు పెన్షన్ ఇవ్వాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మునసబు, కరణం, హెడ్మెన్‌లుగా గతంలో పనిచేసి, చివరిలో పార్ట్ టైం విఆర్‌ఒలుగా విధులు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులకు రూ.15 వేలు పెన్షన్ అందజేయాలని విశ్రాంత పార్ట్ టైం విఆర్‌ఒ, పిటిఐ ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సాసుమాను రామారావు, యూనియన్ నాయకులు లక్ష్మన్నాయుడు, గురువు మల్లేశ్వరరావు, నల్లి ఆదినారాయణ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. రూ.4 వేలు పింఛన్ ఇస్తున్నారని, నిబంధనల మేరకు రూ.9వేలు అంద జేయాల న్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రూ.15 వేలు పింఛన్ అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆమరావతిలో రాష్ట్ర యూనియన్ నాయకులు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు లోకేష్, అచ్చెన్నాయుడుతో పాటు పలువురిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు చెప్పారు. భవిష్యత్‌లో పింఛన్ పెంచేందుకు హామీ ఇచ్చారని, అమలు చేయటం లేదన్నారు. ఫ్యామిలీ పింఛన్ పెంచాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని చెప్పారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఎన్నికలు ముందు ఇచ్చన హామీ నెరవేర్చాలని కోరారు.

కవిటి : ఆర్థికసాయం అందిస్తున్న ఉపాధ్యాయుడు బాలకృష్ణ

ఉపాధ్యాయుని ఔదార్యం

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- కవిటి

అనుకోని ప్రమాదంలో మృత్యువాత పడిన గొండ్యాలపుట్టుగకు చెందిన లారీ డ్రైవర్ రమేష్ కుటుంబానికి దాతలు అండగా నిలుస్తున్నారు. రమేష్ కుటుంబ దయనీయస్థితి వివరిస్తూ ఈ నెల 14న 'ప్రజాశక్తి'లో వచ్చిన 'మామయ్య.. నాన్నేరి' కథనానికి దాతలు స్పందిస్తున్నారు. అందులో భాగంగా ప్రగడపుట్టుగ ఎంపియుపి పాఠశాల ఉపాధ్యాయుడు బుడుమూరు బాలకృష్ణ తనతో పాటు తన కుటుంబ సభ్యులు, బంధువులు వద్ద రమేష్ కుటుంబ సభ్యుల కోసం కొంత మొత్తం సేకరించారు. ఆ విధంగా సేకరించిన రూ.12 వేలు శనివారం రమేష్ భార్య మోహినికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దయనీయ స్థితిలో ఉన్న రమేష్ కుటుంబాన్ని దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

పోస్టల్ బాధితులను ఆదుకోవాలి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పోస్టల్ కార్యాలయం పోస్టల్ బాధితులను ఆదుకోవాలని బాధితులు కోరారు. ఈ మేరకు కవిటి మండలం రామయ్యపుట్టుగలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. పోస్టల్ కార్యాలయంలో భారీగా అవినీతి జరగడంతో అందులో దాచుకున్న డబ్బులు పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టల్ అధికారులను ప్రశ్నించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. మా డబ్బులు మాకు ఇప్పించి ఆదుకోవాలని విన్నవించారు. విప్ మాట్లాడుతూ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి పోస్టల్ బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో బాధితులు శ్రీను, దేవేంద్ర, ప్రశాంతకుమార్, జ్యోతిసాయి పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రజాసేవకు అంకితం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

కొత్తగా కొనుగోలు చేసిన ఆంబులెన్స్‌ను ప్రజా సేవకు అంకితం చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో కొత్త ఆంబులెన్స్‌ను శనివారం ప్రారంభించారు. ప్రస్తుతం అంబులెన్స్ పాడవ్వడంతో రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు జగన్మోహనరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అంబులెన్స్ తన నిధుల రూ.19.54 లక్షలతో కొనుగోలు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్‌ఒ డాక్టర్ మేరీకేథరీన్, ఎంసి సభ్యులు కనుగుల దుర్గా శ్రీనివాసరావు, వైకుంఠరావు, సత్యనారాయణ, రమణ, సతీష్, పి.చైతన్య పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పోరాట యోధుడు కృష్ణమూర్తి

ప్రజాశక్తి- నందిగాం

రైతుల పక్షపాతి పోరాటయోధుడు పినకాన కృష్ణమూర్తి అని వక్తలు కొనియాడారు. మండలంలోని అరసంగపల్లి వద్ద ఉన్న కృష్ణమూర్తి 9వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన స్థూపానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ మండల రైతాంగానికి కృష్ణమూర్తి చేసిన సేవలు అపారమైనవని కొనియాడారు. దళిత, గిరిజన, పేద, బడుగు, బలహీన తరగతుల కోసం ఎన్నో రైతాంగ పోరాటాలు చేసి ఫలితం సాధించే వరకు నిరంతరం పోరాడిన మహా వ్యక్తిని అని కొనియాడారు. ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మోహనరావు మాట్లాడుతూ 1985లోనే రిజర్వాయరు అవసరాన్ని గుర్తించి ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దాని ఫలితంగానే 2008లో మండల రైతాంగానికి ఎంతో ఉపయోగపడే అఫ్‌షోర్ నిర్మాణానికి శంకుస్థాపన పడిందని అన్నారు. ఇది కృష్ణమూర్తి చేసిన పోరాట ఫలితమని అన్నారు. 1987లో కరువు కోరల్లో చిక్కుకున్న రాష్ట్ర రైతాంగానికి నందిగామ మండలంలో తనవంతుగా ప్రతి గ్రామమూ తిరిగి సమ్మెకు సమాయత్తం చేసి రైతులందరినీ ఒక చేత చేర్చి తహశీల్దార్

స్థూపం వద్ద నివాళ్లర్పిస్తున్న నాయకులు

కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి కరువు ప్రకటించే వరకు పోరాటం ఆపని యోధుడని అన్నారు. విశ్రాంత ఇంజినీర్ పైల వాసుదేవరావు నేతృత్వంలో రిజర్వాయరు నిర్మాణానికి ప్రతిపాదనలు చేర్పించిన ఘనత ఆయనకే తొక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు, ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు, టెక్కలి మండల శాఖ అధ్యక్షులు మల్లేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు పి.అజయ్‌కుమార్, పి.జోగారావు, పి.రాణి, ఎం.నిర్మల. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం.షణ్ముఖరావు, కె.ఎల్లయ్య పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారుల్లో ఆందోళన

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పూండిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కార్యాలయం తరలింపుపై ఖాతాదారుల్లో ఆందోళన నెలకొంది. సురక్షిత ప్రాంతంలో ఉన్న బ్యాంకు జనావాసాలు లేని చోటుకు మార్చే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. దీంతో ఖాతాదారులు, స్వయంశక్తి సంఘాల మహిళల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం పూండి నడిబొడ్డున పూర్తి స్థాయి రక్షణగా ఉన్న బ్యాంకు నిర్మానుష్యంగా ఉన్న సుదూర ప్రాంతంలోకి తరలింపు ప్రయత్నాలు చేస్తున్నారు. బంగారం తాకట్టుపెట్టిన ఖాతాదారులు, స్వయం శక్తి సంఘాల మహిలుల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతేడాది పూండిలో ఉన్న ఆలయాలు, బగారం షాపుల్లో పెద్ద ఎత్తున వరుస చోరీలు జరిగాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుకు రక్షణ లేని చోటుకు తరలిస్తే తాకట్టులో ఉన్న బంగారానికి దిక్కెవరని, ప్రస్తుతం ఉన్న చోటే బ్యాంకు ఉంటే మేలని ఖాతాదారులు అంటున్నారు. కాగా, ప్రస్తుతం ఉన్న చోట అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని. అయినా బ్యాంకు తరలింపుపై సిబ్బందిపైన పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత అన్న బ్యాంకు అద్దె రూ.5,600 కాగా, నూతన భవనంలోకి వెళ్తే రూ.20వేలు అద్దెతో పాటు, దాదాపు రూ.5 లక్షలు వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది.

ప్రస్తుతం ఉన్న బ్యాంకు కార్యాలయం

ఇంత పెద్ద మొత్తం ఖర్చు బ్యాంకుకు ఆదా అవుతుందని గమనించకుండా కొత్త భవనంలోకి తరలింపునకు ప్రయత్నం చేయడం ఖదాదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జనావాసాలు లేని చోటుకు బ్యాంకు తరలించే ప్రయత్నం విరమించుకోకుంటే స్వయం శక్తి సంఘాల మహిళలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విషయమై బ్యాంకు మేనేజర్ విజయను వివరణ కోరగా, బ్యాంకు తరలింపు విషయం పూర్తిస్థాయిలో నిర్ణయం పరగలేదన్నారు. అయితే 20 ఏళ్ల దాటిన భవనం కనుక మార్చాలని ఉన్న అధికారులు ఒత్తిడి ఉందని తెలిపారు. దీనిపై అధికారుల ఆదేశాలతో ముందుకెళ్తామని తెలిపారు.

రైతులు అప్రమత్తం

ప్రజాశక్తి- బూర్జ

ఉషారాణి, ఎఒ

మూడు నాలుగు రోజుల్లో తుఫాను హెచ్చరికలు ఉండడం వలన రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖాధికారిని డి.ఉషారాణి తెలిపారు. రైతులు ముందస్తుగా వరి పంటలను కోతలు కోయించి నూర్పులు కూడా చేసుకొని ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు.

లావేరు ఎస్‌ఐగా అప్పలసూరి

ప్రజాశక్తి- లావేరు

బాధ్యతలు చేపట్టిన అప్పలసూరి

లావేరు పోలీసు స్టేషన్ ఎస్‌ఐగా కొండపల్లి అప్పలసూరి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన గదుల లక్ష్మణరావును ఎచ్చెర్ల ఎస్‌ఐగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ఎస్‌ఐగా పనిచేస్తూ అప్పలసూరి లావేరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణకు దీక్షతో పని చేస్తానన్నారు. గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం రవాణా, అమ్మకాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తదితర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలుంటే ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఎస్‌ఐకు ఎఎస్‌ఐలు జగన్మోహన్‌రావు, ఎం.రాజారావు, హెచ్‌సి జోగారావు, చక్రధర్ తదితర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తున్న సుజాత తదితరులు

రైతు శ్రేయస్సే ధ్యేయం

ప్రజాశక్తి- లావేరు

రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ముప్పిడి సుజాత అన్నారు. మండలంలోని తాళ్లవలసలో రైతు సేవాకేంద్రంలో శనివారం రైతులకు 50శాతం రాయితీపై అపరాలు, రాగుల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయితీపై రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి వెంటే 24 గంటల్లోపు నగదు రైతులు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్, టిడిపి నాయకులు దారపురెడ్డి కుర్మారావు, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో ఎంఇఒ వాగ్దేవి, ఉపాధ్యాయులు

ఎన్‌సిసితో విద్యార్థుల్లో క్రమశిక్షణ

ప్రజాశక్తి- పొందూరు

విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి వ్యక్తిత్వ నిర్మాణం సమాజ శ్రేయస్సు వంటి మంచి లక్షణాలను అలవర్చుకోవడం ఎన్‌సిసి ద్వారా మాత్రమే సాధ్యమని మండల విద్యాధికారి -1 ఎం.వాగ్దేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఎన్‌సిసి దినోత్సవ వేడుకలను ఎన్‌సిసి ఆఫీసర్స్ పుష్పలత, ఉదయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పెరేడ్‌తో హెచ్‌ఎం వాగ్దేవి, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పద్మావతీదేవి, ఇతర ఉపాధ్యాయులు గౌరవ వందనం స్వీకరించారు. అదేవిధంగా పాఠశాలలో నోబ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎనిమిది రకాల అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమాలలో స్టాఫ్ సెక్రటరీ గోవిందరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మందుబాబుల వీరంగం

టెక్కలి రూరల్: టెక్కలి-తెంబూరు రోడ్డు జాతీయ రహదారి ఫ్లేవర్ దగ్గర మందుబాబులు శనివారం వీరంగం సృష్టిస్తున్నారు. రోడ్డుపైనే తాగి సీసాలు బద్దలు కొట్టడం రోడ్డుపైనే పడుకోవడం చేస్తున్నారు. అటుపై వెళ్లిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చుట్టుపక్కల గృహంలో నివసించేవారు ఆకతాయిలా వీరంగం చూసి భయాందోళన చెందుతున్నారు. ఫ్లేవర్ దగ్గర బెల్ట్ షాపులు నిర్వహణ ఎక్కువ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులు నిర్వహణపై చర్యలు తీసుకోవడంతో మందుబాబులకు 24 గంటలూ మద్యం దొ్రకుతుంది. ఇప్పటికైనా పోలీస్‌శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని ఆకతాయిలా ఆగడాలను కట్టడం చేసి బెల్ట్ షాప్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జూట్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి- నరసన్నపేట

ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అందరూ అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల సూచించారు. ప్లాస్టిక్‌తో తయారైన క్యారీ బ్యాగులను, ఇతర వస్తువులను విపరీతంగా వినియోగిస్తూ ఉండటంతో పర్యావరణంతో పాటు గ్రామీణ పరిశ్రమలపైనా తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ ది జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా సింగుపురంలోని నీలం జూట్ పరిశ్రమలో అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విద్యార్థులకు క్షేత్ర స్థాయి శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనపనార పరిశ్రమకు కావాల్సిన ముడిసరుకు, వాటి వినియోగం, యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, కార్మికుల వేతనాల నమోదు, రికార్డులపై అవగాహన తదితర అంశాలపై సిబ్బంది రామారావు, శంకరరావు విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల జనపనార పరిశ్రమకు, జ్యూట్ వస్తువుల తయారీకి, వినియోగానికి ఎదురయ్యే ఆర్థిక అంశాలపై అవగాహన

జూట్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

కల్పించారు. గతంలో ముడిసరుకు చుట్టుపక్కల గ్రామాల్లో విరివిగా లభించేదని, ప్రస్తుతం జనపనారను బంగ్లాదేశ్ నుంచి దిగుమతి చేస్తున్నామని సిబ్బంది తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించి, పర్యావరణ హితమైన జనపనార వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్, కొర్రాయి రవి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి రేగ సురేష్‌కుమార్ సూచనల మేరకు ఒకేషనల్ విద్యార్థులకు ప్రత్యేక క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలి

మాట్లాడుతున్న ఎంఇఒ ధనుంజయ మజ్జి

ప్రజాశక్తి- కవిటి

తరగతి గదిలో దిగువ శ్రేణి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలని ఎంఇఒలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ సూచించారు. శనివారం రెండో పూట మండలంలోని ఆరు పాఠశాలల్లో క్లస్టర్ కాంప్లెక్స్ నిర్వహించారు. అందులో భాగంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయానికి సిలబస్ పూర్తిచేసేలా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఎస్‌ఎ 1 ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పూర్తి చేయాలన్నారు. బోధనోపకరణాలు ఉపయోగించి విద్యార్థుల పూర్తిస్థాయిలో బోధన కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిఆర్‌పిలు, సిఆర్‌పి తులసి పాల్గొన్నారు.

టెక్కలి : ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థిగా మారి పాఠ్యాంశాల బోధనలో నూతన మెలకువలను నేర్చుకొని వాటిని తరగతి గదికి అన్వయించుకోవాలని ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు అన్నారు. మండలస్థాయి పాఠశాలల సముదాయాలు కార్యక్రమం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.దాశరథి, ఎస్.శోభారాణి, అమ్మనమ్మ, భారతి, కృష్ణారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలో డొంకూరు, లొద్దపుట్టి, రత్తకన్న, పురుషోత్తపురం, ఈదుపురం, కొలిగాం ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్కూల్ కంప్లెక్స్‌లను ఎంఇఒలు అప్పారావు, ఎన్.విశ్వనాథంలు పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో 21 రైతు సేవ కేంద్రాలకు గాను 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2,369 ప్రకటించిందని అన్నారు. మద్దతు ధరతో పాటుగా గోనె సంచులు, హమాలీ, రవాణా ఛార్జీలు కూడా ప్రభుత్వం రైతుకు చెల్లిస్తుందని తెలిపారు. పారదర్శకంగా రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలియజేశారు. రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లో అకౌంట్‌లో జమ అవుతుందని అన్నారు.

ప్రారంభిస్తున్న మోహనరావు

కార్యక్రమంలో తహశీల్దార్ బి.పాపారావు, ఎఒ దానకర్ణుడు, సివిల్ సప్లయి డిటి కుమారి, టిడిపి మండల నాయకులు మోహనరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి దినకరరావు, గౌడ్ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

ఆందోళన చేస్తున్న రైతు సంఘ నాయకులు

ప్రజాశక్తి- సోంపేట

పట్టణ శివార్లలోని బిరుసువాడ కాలనీకి సమీపంలో ఉన్న జెన్నాఘయి చెరువు ఆక్రమణలకు గురైందని, అధికారులు పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణానికి చెందిన బీన ఆనందరావు, బీన ఈశ్వరరావు, పొందూరు రాజు, గేదెల భీమారావు, దుద్ది చిరంజీవులు తదితరులు చెరువు వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు సుమారు 5.38 సెంట్లు ఉన్న చెరువు స్థలాన్ని సబ్ డివిజన్లుగా మార్పు చేసి ఆక్రమణలు చేశారని విమర్శించారు. దీనివల్ల చెరువు ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కె.నాగరాజు, కె.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు స్పందన

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు సూచన మేరకు శ్రీ సత్యసాయి సేవా కేంద్రం పిఎన్‌కాలనీ ఆధ్వర్యంలో పిఎంపి అసోసియేషన్ సౌజన్యంతో ఎచ్చెర్ల మండలం కొయ్యావానిపేటలో శనివారం గ్రామసేవ, ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు తెలియజేశారు. ఈ శిబిరంలో వందమంది రోగులకు బిపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్రామంలో 100 మందికి దుప్పట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పిఎంపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వండాన సిమ్మన్న, జిల్లా కార్యదర్శి డాక్టర్ నక్క లక్ష్మీనారాయణను జిల్లా అధ్యక్షులు అభినందించారు. కార్యక్రమంలో పిఎన్ కాలనీ సత్యసాయి మందిరం కన్వీనర్ రమణమూర్తి, పూర్వపు కన్వీనర్ మురళి, సేవాదళ్ కోఆర్డినేటర్ కూన గణపతిరావు, సీనియర్ డిఒటి ఎన్‌విఎన్ రాజు, సిహెచ్ భాస్కరరావు, బరాటం రమేష్,

ఎచ్చెర్ల : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సిహెచ్ రాము, ముసలి నాయుడు, రాజారావు, ఆర్‌విసిహెచ్ నాగేశ్వరరావు, కె.నీలకృష్ణారావు, లవుడు, నవీన్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మండలంలోని మరువాడ పంచాయతీ ప్రజా వేదిక ఆవరణంలో జెమ్స్ ఆస్పత్రి వైద్య బృందం ఆధ్వర్యాన శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అలాగే బిపి, సుగర్, ఇసిజి, నేత్రాలను పరీక్షించి మందులు అందజేశారు. మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, గ్రామస్తులు పాల్గొని సేవలు అందించారు.

జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

గ్రామసభలో మాట్లాడుతున్న రామారావు

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

అర్హత కలిగిన వారు జాబ్‌కార్డుకు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని టిడిపి నాయకులు ఎండ రామారావు అన్నారు. శనివారం సరుబుజ్జిలిలో ఉపాధిహామీ పథకం గ్రామసభను నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పథక అమలు విధానాలను అధికారులు ప్రజలకు వివరించారు. గ్రామస్తులు ఉపాధిహామీ పనులపై సందేహాలను లేవనెత్తగా అధికారులు ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎవరికైనా జాబ్‌కార్డు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకొని పొందవచ్చునని తెలిపారు. గ్రామానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లలిత, ఫీల్డ్ అసిస్టెంట్ రమాకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

శ్రీకాకుళం రోడ్డు ఆమదాలవలస రైల్వేస్టేషన్ సమీపంలోని దాంద్రాసి మెట్ట వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు జిఆర్‌పి ఎస్‌ఐ జి. మధుసూదనరావు తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు నుంచి భువనేశ్వర్ వైపు వెళ్లే రైలు మార్గంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుని వయసు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని, నల్లటి దుస్తులు ధరించి ఉన్నాడన్నారు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజనాస్పత్రికి తరలించడం జరిగిందని ఎస్‌ఐ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- మందస

దుర్గారావు మృతదేహం

మండలంలోని బాలిగాం బ్రిడ్జ్ సమీపంలో శనివారం లారీ ఢీకొని వ్యక్తి గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు... సోంపేట మండలం శాసనంకు చెందిన ధర్మారావు (45) బైక్‌పై వెళ న్నాడు. ఈ సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ధర్మారావు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు 108లో హరిపురం పిహెచ్‌సికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

ప్రజాశక్తి- కవిటి

మండల కేంద్రంలోని కవిటి అశోక్ సినిమా హాలు సమీపంలోని బెందాళం వెంకటరావు కిరాణా దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. శనివారం ఉదయం దుకాణం తెరిచేందుకు వెళ్లిన వెంకటరావు భార్య చోరీ జరిగినట్లు గుర్తించి భర్తకు తెలియజేసింది. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేసిన వెంకటరావు దుకాణంలో రూ.40 నుంచి రూ.50 వేలు నగదు, ల్యాప్ టాప్ చోరీకి గురైనట్టు తెలిపారు. ఘటనా స్థలం పరిశీలించిన ఎస్‌ఐ రవివర్మ వివరాలు సేకరించారు.

తవ్విన గోతులు

గోతులతో అవస్థలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో కొత్తగా సెంటర్ లైటింగ్ కోసం రోడ్డు డివైడర్ వద్ద గోతులు తవ్వి అర్థరాంతంగా పనులు నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. పట్టణంలో ప్రవేశం సంతపేట నుంచి సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు సంబంధిత కాంట్రాక్టర్లు డివైడర్ వద్ద గోతులు తవ్వి పనులు కొద్ది రోజులు చేశారు. ఆ తర్వాత అర్థరాంతగా గత వారం రోజుల నుంచి పనులు నిలుపుదల చేశారు. కనీసం ఎటువంటి ప్రమాదపు సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. రోజూ రాత్రి వేళ వాహనాలపై వస్తున్న వాహనచోదకులు గోతుల్లో పడి గాయపడుతున్నాడు. అస్సలే డేంజర్ జోన్‌లో ఉండే సంతపేట మలుపు దగ్గరే ఇంత నిర్లక్షంగా వ్యవహరించడం పలువురు మండిపడుతున్నారు. తక్షణమే పనులు ప్రారంభించాలని, లేకుంటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు.

కిడ్నీ రోగులకు అవగాహన

ప్రజాశక్తి- కవిటి

జార్జ్ ఇనిస్టిట్యూట్ కేంద్రీయ రీసెర్చ్ సెంటర్, పలాస ఆధ్వర్యాన మండలంలోని ముత్యాలపేటలో శనివారం కిడ్నీ రోగులతో ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైద్య నిపుణులు కిడ్నీ వ్యాధి ఎలా ప్రారంభమైందో ఎప్పటి నుంచి బాధపడుతున్నారో, వారి ఆహారపు అలవాట్లు, జీవనశైలి వంటి అంశాలను వివరంగా తెలుసుకున్నారు. ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలను నమోదు చేసి, అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత (ఢిల్లీ), డాక్టర్ దిలీప్ (పలాస), సూపర్వైజర్ మురళీమోహన్, హెల్త్ వర్కర్ వెంకటేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ కె.గోపాలరావుతో పాటు కిడ్నీ రోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న వైద్యులు రాంబాబు

ఎంపికైన విద్యార్థులు

చెస్ పోటీలకు డొంకూరు విద్యార్థులు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

జాతీయస్థాయి చెస్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకూరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి చెస్ పోటీకలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 23 నుంచి 24 వరకు విజయవాడ వేదికగా నిర్వహించనున్న పోటీలో అండర్-14 బాలురు విభాగం నుంచి డి.చరణ్, అండర్-15 బాలరు విభాగం నుంచి డి.గోకుల్, డి.పృథ్వీలు పాల్గొంటారు. వీరికి ప్రధానోపాధ్యాయులు జి.హేమకుమారి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.జానకిరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన అధ్యాపకుల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా 'స్ట్రక్చరల్ డిజైన్ యూసింగ్ స్టాడ్ ప్రో'పై శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్ఐటిటిటి చండీగఢ్ సహకారంతో సివిల్ విభాగం సమన్వయం చేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థాడ్ ప్రో సాఫ్ట్వేర్ ద్వారా నిర్మాణాల రూపకల్పన, విశ్లేషణ పద్ధతులపై నిపుణులు అందించిన ప్రాయోగిక శిక్షణ అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో తాజా సాంకేతికతలను బోధన ప్రక్రియలోకి తీసుకురావడమే ఈ ఎఫ్‌డిపి ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు

ఖోఖో పోటీలకు ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కాదాలక్ష్మీకాంతమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అండర్-17 ఖోఖో పోటీలకు ఐదుగురు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 25 వరకు విజయనగరం జిల్లాలో నిర్వహించనున్న జిల్లాస్థాయి ఖోఖోకు శనివారం పయనమయ్యారు. రేయి సరస్వతి, గొర్రెల భవాని, సాడి తేజశ్రీ, మట్టం హారిక, చాట్ల లావణ్య ప్రతిభకనబరిచారని హెచ్ఎం బల్ల శ్రీనివాసరావు తెలిపారు. వీరికి ఎస్ఎంసి చైర్మన్ గన్ని వెంకటరమణ, సభ్యులు బత్తిన కృష్ణయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి- బూర్జ

బూర్జ మండలం అడ్డూరిపేటలో జీడి మామిడి తోటల్లో యాజమాన్య పద్ధతిపై రైతులకు అవగాహన సదస్సును ఉద్యానశాఖ విస్తరణ అధికారి తిరుపతిరావు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నుంచి ఏప్రిల్ వరకు రైతులు శ్రద్ధ తీసుకుని సస్యరక్షణ చర్యలు తీసుకుంటే మంచి దిగుబడులు పొందవచ్చునన్నారు. పూత దఫాదఫాలుగా వస్తుందని, మొదటి దశలో మగపూత అధికంగా ఉంటుందని, ఇది చిన్నచిన్నగా ఎండి రాలిపోతాయని, మధ్యదశలో ఆడపూత, ద్విలింగ పుష్పాలు ఉంటాయని, దీని నుంచి దిగుబడి వస్తుందన్నారు. తేయాకు దోమ ఆశించినపుడు పూత రాలిపోతుందని, టీ దోమ పిల్ల, తల్లి పురుగు జీడి యొక్క లేత కొమ్మలు, పూత రెమ్మల్ని ఆశించి రసాన్ని పీల్చి వేయడంతో పాటు ఎర్రని జిగురు బిందువులు పూత రెమ్మలపైన నల్లటి మచ్చలు ఏర్పడతాయన్నారు. పూత, పిందెలు భవిష్యత్‌లో రాలిపోవడం జరుగుతుందని, దీని నివారణకు

అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖాధికారి

మొదటిసారి (డిసెంబర్ లేదా జనవరిలో లేత దశల) మోనో క్రోటోఫోస్ 1.6 ఎమ్ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. రెండవ దశలో (జనవరి, ఫిబ్రవరి నెలలో పూత దశ) లాంబ్డాసిహైల్లాత్రిన్ 0.6 ఎంఎల్ లేదా క్లోరిపైరిపోస్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మూడవ దశలో (ఫిబ్రవరి, మార్చి నెలలో గింజ దశ) ప్రొఫెనోఫిస్ 1 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. టీ దోమ, రసం పీల్చే పురుగులతో పాటు ప్రస్తుతం పొగమంచు, వాతావరణం పరిస్థితుల వలన ఆంత్రాకనోస్ (పక్షి కన్ను తెగులు), ఎండు తెగులు, బ్లైట్ తెగులు వచ్చే అవకాశాలున్నాయని, దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి, మాంకజేబ్ం కార్బెండ్జీము 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆకు, గూడుకట్టు పురుగు ఆశించినపుడు కొత్త చిగురు, పూతని కలిపి గూడు కట్టి ఉండటం వల్ల పూత అనేది అభివృధి చెందదని, దీనివల్ల కొమ్మల చివర్ల బూజు ఏర్పడుతుందని, లేత ఆకులను, కొమ్మలను, గుచ్ఛలను తినివేయడం వల్ల పూత పూయక ఫలసాయం తగ్గుతుందన్నారు. ఇది ఎదుగు తున్న గింజలను, పండ్లను గీకి వేయడంవలన దిగుబడి, నాణ్యత అనేది తగ్గిపోతుందని, అదే విధంగా తామర పురుగులు ఆశించినపుడు పుష్ప గుచ్ఛాలని, ఎదుగుతున్న కాయలను రసం పీల్చడం వలన నాణ్యత తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. దీని నివారణకు డై మీతోట్ 2 ఎమ్ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. మరియు ఆయిల్ పామ్ పథకం కింద మొక్కలు ఫ్రీగా ఇస్తామని, అంతర పంటలు, ఎరువులు కింద నాలుగేళ్లకు డబ్బులు ఇస్తామన్నారు. అలాగే నీటి వసతి 90 శాతం సబ్సిడి రూపంలో అందిస్తామన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గిరిజన రైతులు, అడ్డూరిపేట రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మందస : మండలంలోని లింబుగాంంలో వైసిపి నాయకులు బతకల జానకిరామ్ ఇటీవల మృతి చెందారు. తనతో పాటు పనిచేసిన వృత్తుదారులందరూ కలిసి జానకిరామ్ కుటుంబ సభ్యులకు రూ.పది వేలు ఆర్థికసాయం శనివారం అందజేశారు. కార్యక్రమంలో సవరయ్య, నీలకంఠం, సెక్రటరీ మేఘనాథం, ఆనంద రావు, భాస్కరరావు, శ్రీను, సింహాచలం, భీమారావు, వ్రపసాదరావు, చక్రి, వెంకటరావు పాల్గొన్నారు.

మంత్రితో మాట్లాడుతున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

సంతబొమ్మాళి: సచివాలయం ఉద్యోగుల వెల్ఫేర్ ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. ఈ మేరకు కోటబొమ్మాళి మండలం నిమ్మాడ మంత్రి కార్యాలయంలో మంత్రి కె.అచ్చెన్నాయుడును శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 25న నిర్వహించనున్న సమావేశంలో ఈ అంశంపై చర్చించి స్పష్టత తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగోన్నతుల వల్ల సచివాలయాల్లో సిబ్బంది తగ్గుతారన్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు.

రాజేష్ పరామర్శ

కవిటి: ఇటీవల మృతి చెందిన గణిత ఉపాధ్యాయుడు పాండవ కిరణ్ కుటుంబ సభ్యులను జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ శనివారం పరామర్శించారు. కిరణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఉపాధ్యాయ వృత్తికి కిరణ్ చేసిన సేవలు గుర్తు చేసు కున్నారు. కిరణ్ కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న రాజేష్

మావోయిస్టులతో శాంతి చర్చలు చేపట్టాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే శాంతి చేపట్టాలని, బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మండలంలోని మర్రిపాడులో శ్రీకాకుళ అమరవీరుల స్మారక స్థూపం వద్ద న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన అమరవీరుల స్మారక సభను శనివారం నిర్వహించారు. ముందుగా అరుణ పతాకాన్ని ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ అడవి సంపదను బడా కార్పొరేట్లకు అప్పగించడానికి ఆపరేషన్ కాగారును తీసుకొచ్చారని విమర్శించారు. సమావేశంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకులు జోగి

నినాదాలు చేస్తున్న నాయకులు

కోదండరావు, ప్రజా కళామండలి నాయకులు కొర్రాయి నీలకంఠం, లిబరేషన్ నాయకులు వంకల అప్పయ్య, ఎఐకెఎంఎస్ నాయకులు గొరకల బాలకృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు వీరాస్వామి, ఎస్.కృష్ణవేణి, పిఒడబ్ల్యు నాయకులు పి.కుసుమ, బి.ఈశ్వరమ్మ, పివైఎల్ నాయకులు సార జగన్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు సొర్ర రామారావు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రక్తదానం ప్రాణదానంతో సమానం

నరసన్నపేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని పద్మావతి విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్.దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక ఇందిరానగర్ కాలనీలో పద్మావతి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఆరో రోజున ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పిఒ కె.రాము, అధ్యాపకులు పద్మనాభం, రమేష్‌బాబు, రమణమూర్తి, బాబ్జి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

ప్రజాశక్తి- నందిగాం

విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా జాగ్రత్త వహించాలని నందిగాం పశు వైద్య సహాయ సంచాలకులు పి.చంద్రశేఖరరావు హెచ్చరించారు. స్థానిక కార్యాలయంలో శనివారం నందిగాం, వజ్రపుకొత్తూరు మండలాల వెటర్నరీ డాక్టర్లు అసిస్టెంట్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్స్ సార్టెడ్ వీర్య స్ట్రాస్, రిజిస్టర్ నిర్వహణ అవసరమని అన్నారు. గోట్ పాక్స్ టీకా, హెచ్ఎస్ టీకాను నిర్ణీత సమయంలో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి కార్యక్రమంలో పెరటి కోళ్ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

మాట్లాడుతున్న చంద్రశేఖరరావు

ప్రతి గురువారమూ కోళ్లకు టీకాలు వేయాలన్నారు. టీకా వేసే ముందు ప్రతి కోళ్లకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. అలాగే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ నరసింహప్రసాద్ పండా

పాఠశాల సందర్శన

మెళియాపుట్టి: మండలంలోని పెద్దపద్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా శనివారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల విద్యా కార్యకలాపాలు, బోధనా విధానాలు, హాజరు, రికార్డుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఎండిఎం, కిచెన్‌ని పరిశీలించి భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, నీటి సదుపాయాలు, నిల్వ సామగ్రి పరిస్థితిని ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న మిడ్ డే మీల్‌పై సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలను అభినందించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, హరిత వాతావరణం, తరగతి గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. తరువాత నిర్వహించిన వారపు స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు మాట్లాడారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి- పోలాకి

బాధితలకు అండగా చంద్రబాబు నాయుడు ఉంటారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం అందజేశారు. గుల్లవానిపేటకు చెందిన సింగిపల్లి ప్రాచీన అనారోగ్యంతో కారణంగా వైద్య ఖర్చుల కోసం రూ.87,983, మబగాం పంచాయతీ పూడివానిపేటకు చెందిన పూడి నీలకంఠంకు అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులకు రూ.52,522 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు నాగేశ్వరరావు, కాయ రవి, పూడి బాబూరావు, దాసరి రఘు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బుడతవలసకు చెందిన టిడిపి నాయకుడు దోమాన రామకృష్ణ సోదరుడు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దోమాన వేణుబాబు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శనివారం ఆయన కుటుంబ సభ్యులును పరామర్శించారు. ముందుగా వేణుబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పరామర్శించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మాజీ జెడ్‌పిటిసి పిన్నింటి మధుబాబు, బుడతవలస ఎంపిటిసి ముల్లు సాయికుమార్, మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనువాసరావు, శంబాన రమేష్, కింతలి తేజేశ్వరరావు తదితరులున్నారు.

పరామర్శిస్తున్న రవికుమార్

రవికుమార్ పరామర్శ

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి కొల్లి శ్రీనివాసరావు సోదరుడు కొల్లి అప్పలనాయుడు ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మృతి చెందారు. శనివారం ఆ కుటుంబాన్ని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో రామచంద్రపురం మాజీ సర్పంచ్ చల్లా సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ చిరంజీవి, వైసిపి నాయకులు మట్ట లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాలు పరిశీలించాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

చారిత్రక కట్టడాలను విద్యార్థులు పరిశీలించాలని నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో శాలిహుండంలో బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, చారిత్రక కట్టడాలు, శ్రీకూర్మం క్షేత్రంలో శాలివాహన శాసనాలు, అంపోలు కేంద్ర కారాగారంలో ఖైదీలు స్థితి గతులను పరిశీంచి అనంతరం శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాంతిహేమ, అధ్యాపకులు రవికుమార్, త్రినాథరావు, నాగరాజు, అన్నాజీరావు, ఉమామహేశ్వర్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండ

ప్రజాశక్తి- పొందూరు

జి. సిగడాం మండలంలోని వాండ్రంగి జంక్షన్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రాజరాజశ్రీ సెల్ పాయింట్ దగ్ధం కావడంతో యజమాని పి.టి నాయుడుకు సహచర యూనియన్ సభ్యులు శనివారం రూ.15 వేలు ఆర్థికసాయం అందజేశారు. శ్రీకాకుళం ఎస్ఎంటిఎ యూనియన్ రూ.10 వేలు, పొందూరు మొబైల్ షాప్ యూనియన్ రూ.5 వేలు సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆర్థిక సాయాన్ని అందజేసిన సహచర యూనియన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న యూనియన్ సభ్యులు